# మనసులేని మనుషులు

-పోట్లూరు సుబ్రహ్మణ్యం

**ఉగాది కథల పోటీలో ఎంపికైన కథ**



నవ జీవన ఎక్స్‌ప్రెస్ నవ యౌవ్వన జవ్వనిలా చెన్నై సెంట్రల్ స్టేషన్‌లో కదలడానికి సిద్ధంగా ఉంది. ఎన్నో ప్లాటుఫారాలు. వాటి మీద ఎక్కడెక్కడికో వెళ్లడానికి సిద్ధంగా ఉన్న రైళ్లు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రైళ్ల కోసం ఎదురుచూస్తున్న ఖాళీ ప్లాటుఫారాలు. రైళ్లు దిగి బయటకు వెళ్లేవాళ్లు, రైళ్లు ఎక్కడానికి వచ్చే ప్రయాణికులతో స్టేషనంతా సందడిగా ఉంది.

జస్వంత్ బుక్‌స్టాల్‌లో ఒక ఇంగ్లీషు మ్యాగజైనుకొన్నాడు. చిల్లర తీసుకొని జేబులో వేసుకున్నాడు.

"సార్. ఎలాగయినా చూడండి. ఇక్కడ కదిలితే ట్రెయిను ఆగేది గూడూరులోనే. రెండున్నర గంటలు నాన్‌స్టాప్ ప్రయాణం. జర్నీలో బోరుకొట్టకుండా చదువుకోడానికి మా అమ్మాయి ఆ వీక్లీ తెమ్మంది. ఎలాగయినా ఇవ్వండి "ప్రాధేయపడుతున్నాడు వైటు ప్యాంటు, వైటు షర్టుతో టక్ చేసి ఉన్న ఓ అరవై ఏళ్ల వృద్ధుడు. అతని చేతిలో అయిదు వందల రూపాయలు నోటుంది.

"మమ్మల్నేం చేయమంటారు సార్. ఏడు రూపాయల పత్రికకు ఐదువందల రూపాయల నోటిస్తే చిల్లర మమ్మల్నెక్కడ నుంచి తెమ్మంటారు?" ఇద్దరు అసిస్టెంట్లు పేపర్లు, పుస్తకాలు అమ్ముతుంటే డబ్బులు తీసుకొంటున్న యువకుడు.

జస్వంత్‌కు విషయం అర్థమయింది. 'అతనూ తన ట్రెయిన్‌కే వస్తున్నాడు. వాళ్లమ్మాయికంటున్నాడు. ఆ డబ్బు తనే ఇస్తే పోతుంది' అనుకున్నాడు.

"ఇవిగోండి ఏడు రూపాయలు. వారికి ఆ వీక్లీ ఇచ్చేయండి" అంటూ ఏడు రూపాయలు చిల్లర అందించాడు పుస్తకాల షాపతనికి.

"మీరు కూడా నవజీవన్‌లో వస్తున్నారా" అడిగాడు వృద్ధుడు.

"అవునండీ. ముందు మీరు వీక్లీ తీసుకోండి."

"థాంక్స్ నాయనా. నేను చిల్లరు చూసుకోలేదు. గూడూరు స్టేషన్లో మార్చి ఇస్తాను"అంటూ వీక్లీ అందుకున్నాడు.

"దాందేముంది లెండి" అన్నాడు జస్వంత్.

ఇద్దరూ మాట్లాడుకొంటూ ట్రెయిన్ దగ్గరకు నడిచారు.

"నా పేరు భద్రాచలం. రిటైర్డు ఇంజనీరుని. మా అమ్మాయి ఇక్కడే టి.నగర్‌లో మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజీలో మ్యూజిక్ లెక్చరరుగా పనిచేస్తోంది. ఈ సాయంత్రం ఏడు గంటలకు విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అమ్మాయిది గాత్ర సంగీత·కచేరీ ఉంది. అందుకే వెళ్తున్నాం" అంటూ తననుతాను పరిచయం చేసుకున్నాడు వృద్ధుడు. రానూ, పోనూ టిక్కెట్లు వాళ్లే రిజర్వేషన్ చేసినందున టికెట్లు కొనే ప్రస్తావన రాలేదని, స్వంత కారులో స్టేషనుకు వచ్చినందున చిల్లరతో పనిరాలేదని వివరించాడు.

జస్వంత్ కూడా తననుతాను పరిచయం చేసుకున్నాడు. తనది విజయవాడ దగ్గర ఒక పల్లెటూరని, నాలుగేళ్లుగా అడయార్‌లోని ఓ.కె. డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నానని చెప్పాడు. సంక్రాంతి సెలవులకు తన స్వగ్రామానికి వెళ్తున్నట్లు చెప్పాడు.

ఒక కంపార్టుమెంటుకు దగ్గరకు రాగానే భద్రాచలం ఆగిపోయాడు.

కిటికీ దగ్గర కూర్చొని ఉన్న ఓ అందాల సుందరికి తన చేతిలోని వీక్లీ ఇచ్చి, "ఈమె మా అమ్మాయి తేజోవతి" అంటూ ఆమెను జస్వంత్‌కు పరిచయం చేసి, ఇద్దరి పరస్పర నమస్కారాలు అయిన తరువాత కుమార్తెతో, "అమ్మా. జేబులో చిల్లర లేదు. అయిదు వందల నోటు మాత్రమే ఉంది. ఈ మహానుభావుడే ఈ వీక్లీకి డబ్బిచ్చాడు"అన్నాడు భద్రాచలం.

"దాందేముంది లెండి. ఏడు రూపాయలే గదా" అన్నాడు కిటికీ సుందరి అందానికి ముగ్ధుడైన జస్వంత్.

మల్లెలు విరిసినట్లు నవ్వింది తేజోవతి. "భలేవాళ్లండి మీరు. బాకీ ఎంతయినా బాకీనే. ఇవ్వకపోతే ఎలా తీర్చుకోవాలి మీ బాకీ" కొంటెగా అంది.

జస్వంత్ ఐసయిపోయాడు. ఆమె ఎంత అందంగా ఉందో, ఆమె గొంతు అంత మధురంగా ఉంది.

రైలు బయలుదేరుతున్నట్లు పెద్దగా అరిచేసరికి తెప్పరిల్లిన జస్వంత్ "ప్రక్క కంపార్టుమెంటే నాది"అంటూ ముందుకు కదిలాడు.

"గూడూర్లో కలుసుకుందాం"అంటూ రైలెక్కాడు భద్రాచలం.

రైలు బయలుదేరింది. సీట్లో కూర్చున్న జస్వంత్ మనసు గాలిలో తేలిపోతూ ఉంది. కిటికీ సుందరి తేజోవతికి పెళ్లయిందో? లేదో?? మెడలో గోల్డ్ చెయిన్ మెరుస్తూ ఉంది. అంతమాత్రంచేత పెళ్లయినట్లు కాదు కదా. ఆ గోల్డ్ చెయిన్ అడుగున మంగళసూత్రాలు ఉండకూడదని దారిపొడవునా కిటికీల్లోంచి కనిపించే పల్లెల్లోని చిన్న చిన్న గుడులకు మొక్కుకుంటూ ఉన్నాడు. ఇంత కాలం బ్రహ్మచర్య దీక్ష అవలంబించిన తనకు ఈమె సరియైన జోడీ అనుకొంటున్నాడు.

అతను ఊహల్లో ఉండగానే రైలు గూడురు రైల్వేస్టేషన్లో ఆగింది. "మీల్స్... మీల్స్..." అంటున్న వెండార్ కేకలకు ఈ లోకంలోకి వచ్చాడు. అప్పుడు మధ్యాహ్నం పన్నెండు గంటలు సమయం.

"సార్. బండి ఇక్కడ అరగంట ఉంటుంది. భోజనానికి ఆర్డరిస్తారా! తెస్తాను" అన్నాడు వెండార్ ఎంతో వినయంగా. అంతకంటే ఎక్కువ ఆశగా.

'వద్దన్నట్లు' సైగచేసి రైలు దిగాడు జస్వంత్. ప్రక్క పెట్టెలోంచి దిగి, తన వైపే వస్తూ కనిపించాడు భద్రాచలం.

"రండి భోంచేద్దురుగాని. ఇక్కడ సరిపోయినంత టైముంది" అన్నాడు దగ్గరకొచ్చి.

"మరి మీరు" అడిగాడు జస్వంత్.

"మా అమ్మాయి ఫ్రూట్స్ తెచ్చింది. మాకు ప్రయాణాల్లో ఫ్రూట్స్ తినడం అలవాటు. కాని మీకు చిల్లర ఇవ్వాలికదా. అమ్మాయి దగ్గర కూడా వంద రూపాయల నోట్లే ఉన్నాయి. మీకు మీల్స్ టికెట్ తీసుకుంటే చిల్లర ఈజీగా దొరుకుతుందని."

"ఊరుకోండి సార్. నాకు చిల్లర తిరిగి ఇవ్వాలన్నదే తప్ప, మీకు మరో ధ్యాస లేనట్లుంది. నాకూ బ్యాగులో కావలసినన్ని ఫ్రూట్సున్నాయి. నేనూ అవే తింటాను. ఇక దయచేసి నా చిల్లర సంగతి మాట్లాడకండి సార్" ప్రాధేయపడ్డాడు జస్వంత్.

మురిసిపోయాడు భద్రాచలం. "నాయనా. ఈరోజుల్లో నీలాంటి బుద్ధిమంతులు ఉండడం చాలా అరుదు. బండి బయలుదేరడానికి చాలా టైముంది గాని, అలా బెంచీ మీద కూర్చొని మాట్లాడుకుందాం రా" అంటూ తన కంపార్టుమెంటుకెదురుగా ప్లాటుఫారం మీద ఉన్న బెంచీ మీద కూర్చున్నాడు.

జస్వంత్ కూడా అదే బెంచీ మీద అతని ప్రక్కనే కాస్త దూరంలో కూర్చున్నాడు. ఎదురుగా కిటికీలోంచి వీళ్లవైపే చిరునవ్వుతో చూస్తోంది తేజోవతి. ఆమె కళ్లు అందంగా, ఆరోగ్యంగా, ఆకర్షణీయంగా ఉన్నాయి. తెల్లని ఆమె ముఖాన తోకచుక్క ఆకారంలో ఉన్న బొట్టు ముద్దొస్తోంది. ఆమె అందం జస్వంత్ గుండెల్ని గుబగుబ లాడిస్తోంది.

ముసలాయన తన ధోరణిలో తను చెప్పుకుపోతున్నాడు. "నాయనా నా వయసు ఇప్పుడు అరవై అయిదు. తల వెంట్రుకలు తెల్లబడ్డా, నాది ఎక్సర్‌సైజు బాడీ అయినందున శక్తి ఇంకా తగ్గలేదు. ఏడేళ్ల క్రితం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా రిటైరయినా. త్యాగరాజనగర్‌లో స్వంతమేడుంది. మాంబళంలో ఒకటి, మీనంబాకంలో రెండు ప్లాట్లున్నాయి. తాంబరంలో పదెకరాల మామిడితోట మా ఆవిడ పేరుమీదుంది. అది ఆమెకు ఆమె తల్లిదండ్రులు పసుపు కుంకుమల క్రింద ఇచ్చింది. నాకు నెలనెలా పది వేల రూపాయలు పించనొస్తుంది. అమ్మాయికి, వాళ్లమ్మకి చెరి ఐదు వందల కాసుల బంగారముంది. మాకు ఒక్కగానొక్క కూతురు తేజోవతి. ఆమెకూ నెలకు పాతికవేలు జీతం. ఏ బాదరబందీ లేదు. హాయిగా ఉన్నాం."

"అయితే ఇంకేమండి."

"నాయనా! అన్నీ ఉన్నా ప్రతి కుటుంబంలోనూ ఏదో ఒక సమస్య వెంటాడుతూనే ఉంటుంది. పిల్ల పెళ్లే వాళ్లమ్మకు దిగులు. నాకూ వయసొచ్చేస్తుంది కదా."

జస్వంత్ ఆనందంతో ఉక్కిరిబిక్కిరి ఉఠ్రూతలూగిపోయాడు. అయితే తేజోవతికి పెళ్లికాలేదన్నమాట.

"మరి మంచి సంబంధం దొరకలేదా" కాస్త చొరవ తీసుకొని అడిగాడు జస్వంత్.

"చాలా సంబంధాలు వచ్చాయి నాయనా. సాఫ్ట్‌వేర్

ఇంజనీర్లు, డాక్టర్లు, లెక్చరర్‌లు. కాని నాకెందుకో నమ్మకం కుదర్లేదు. వాళ్లందరి కళ్లు ఆస్తిమీద తప్ప, అమ్మాయి మీద లేవనిపించింది. ఈ మనసు లేని మనుషులతో అమ్మాయి సుఖపడదనిపించింది. అందుకే అన్నీ వదులుకున్నాం."

మాట్లాడుతూనే కుమార్తె వైపు ప్రేమగా చూసాడు. తేజోవతి ఏదో అర్థమయినట్లు సిగ్గుతో తలవంచుకుంది. ఆ సిగ్గుతో ఆమె అందం ముల్లోకాలను మురిపిస్తుంది అనుకున్నాడు జస్వంత్.

"నాయనా. నీకు పెళ్లయిందా" హఠాత్తుగా అడిగాడు భద్రాచలం.

ఉలిక్కిపడ్డ జస్వంత్, "నాకింకా పెళ్లికాలేదండి" అన్నాడు.

"ఇదీ ఒకందుకు మంచిదే"అని పెద్దగానే గొణుక్కున్న భద్రాచలం, "మీ కుటుంబ వివరాలేమిటి నాయనా. అడిగానని ఏమనుకోకు" అన్నాడు.

"ఇందులో అనుకోడానికేముందిలెండి" అన్న జస్వంత్, తన తల్లిదండ్రులకు తాను, తన చెల్లెలు సంతానమని, ఒక్కగానొక్క చెల్లెలుకు పెళ్లయిందని, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అయిన భర్తతో ఆమె హైదరాబాదులో కాపురముంటున్నదని, తన పెళ్లికోసం తల్లిదండ్రులు సంబంధాలు వెతుకుతున్నారని తన వివరాలన్నీ చెప్పుకొచ్చాడు.

"మేరేజెస్ ఆర్ మేడిన్ హెవెన్ అన్నది నిజం నాయనా. నీ భార్య కాబోయే ఆడపిల్ల తారసపడేవరకు ఏవీ కుదరవు. మాకు కుల మత భేదాల్లేవు. జాతకాల మీద నమ్మకమూ లేదు. అయినా మా అమ్మాయి పెళ్లి కుదర్లేదు. ఆ ఘడియలు రానీ, పెళ్లి దానంతటదే అయిపోతుంది చూడు" అన్నాడు భద్రాచలం.

ఇంకా కొద్దిసేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. రైలు బయలుదేరుతున్నట్లు అరిచింది. ఇద్దరూ లేచి తమతమ కంపార్టుమెంటుల్లోకి వెళ్లి కూర్చున్నారు. రైలు ఒళ్లు విరిచి ఆవులించినట్లు నెమ్మదిగా కదిలింది.

ఆ సాయంత్రం అయిదు గంటలకు విజయవాడ స్టేషనులో ఆగింది నవజీవన్ ఎక్స్‌ప్రెస్. భద్రాచలం, తేజోవతుల కోసం కారు పంపించారు సంగీత కచ్చేరి నిర్వాహకులు. వాళ్ల బలవంతంమీద కారులో వాళ్లకు బుక్ చేసిన స్టార్‌హోటల్ వరకు వెళ్లాడు జస్వంత్. ఒక పెద్ద డబుల్ రూము వాళ్ల కోసం బుక్ చేయబడి ఉంది. తనకు విజయవాడలో బంధువులున్నారని, అక్కడకు వెళ్లి ప్రోగ్రాం సమయానికి తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలోకి వస్తానని వాళ్లవద్ద సెలవుతీసుకొని వెళ్లాడు జస్వంత్.

సరిగ్గా చెప్పిన టయానికి కచ్చేరీకి హాజరయ్యాడు జస్వంత్. మూడు గంటలసేపు తేజోవతి తన గాన మాధుర్యంతో ప్రేక్షకుల్ని ఓలలాడించింది. జస్వంత్, తేజోవతిని మనస్ఫూర్తిగా అభినందించాడు.

"బాబూ! రేపు ఉదయం మీ ఊరికి వద్దామనుకొంటున్నాం. తీసుకు వెళ్తావా"అన్నాడు భద్రాచలం.

అతని అభిప్రాయం అప్పటికే చూచాయగా అర్థమయి ఉన్న జస్వంత్, "అంతకంటే భాగ్యమా సార్"అన్నాడు తేజోవతిని చూస్తూ.

తేజోవతి సంతోషాన్ని, సిగ్గునీ కలగలిపి, "థాంక్స్"అంది.

మరుసటిరోజు సరిగ్గా ఉదయం తొమ్మిది గంటలకు కారు తీసుకువచ్చి హోటలుముందు పెట్టాడు జస్వంత్. అప్పటికే తయారయి ఉన్న ఇద్దరినీ ఆహ్వానించాడు. జస్వంత్ ముందు డ్రైవర్ ప్రక్కన కూర్చోబోతే వారించిన భద్రాచలం వెనుక సీట్లో తన ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు.

సిటీ దాటి పల్లెవైపు ప్రయాణించింది కారు. రోడ్డుప్రక్కన కనిపించే పొలాలు, తోటలు, కాలువలు, పశువులు చూస్తూ ఎంతో మురిసిపోయింది, ఆవైపు కిటికీ ప్రక్కన్న కూర్చున్న తేజోవతి. చిన్నతనంలో విజయనగరం దగ్గర పల్లెలో తన చిన్నతనాన్ని గుర్తుచేసుకొంటూ బాల్యంలోని తన అనుభవాలని ముచ్చటించాడు ఇద్దరి మధ్యలో కూర్చొని ఉన్న భద్రాచలం.

ఆకాశం నుంచి దిగి వచ్చిన వెన్నెల కన్యలా తమ ఇంటికి వచ్చిన తేజోవతిని చూసి కొత్త కోడలు మొదటిసారి ఇంటి కొచ్చినంతగా మురిసిపోయారు జస్వంత్ తల్లిదండ్రులు. వాళ్లని తల్లిదండ్రులకు పరిచయం చేసాడు జస్వంత్. వాళ్లకి ఘనంగా మర్యాదలు చేసారు, జస్వంత్ తల్లిదండ్రులు.

స్థితిమంతుడైన భద్రాచలం తమతో వియ్యమందబోతున్నట్లు చెప్పగానే జస్వంత్ తల్లిదండ్రులు ఆనందంలో మునిగిపోయారు. ఊళ్లోకి తీసుకువెళ్లి తమ బంధువులందరికీ భద్రాచలాన్ని పరిచయం చేసాడు, జస్వంత్ తండ్రి. తొందర్లో ముహూర్తాలు పెట్టుకోవాలని కూడా నిర్ణయించుకొన్నారు.



ఉన్న రెండురోజులూ భద్రాచలం రచ్చబండ దగ్గర రైతులతో స్నేహం కలిపి వ్యవసాయ పనుల్లోని లాభనష్టాలను చర్చిస్తూ గడిపితే, జస్వంత్ తేజోవతిని తమ పొలాలు, తోటలు, దొడ్లూ తిప్పుతూ గడిపాడు. తేజోవతికి అక్కడి ప్రకృతి ఎంతో ప్రశాంతతను, ఆహ్లాదాన్ని కలిగించింది.

రెండోరోజు సాయంత్రం నాలుగు గంటలప్పుడు తమ తోట ప్రక్కన ప్రవహించే కాలువ ఒడ్డున కూర్చున్నాడు. ఒకరి హృదయ స్పందనలు మరొకరు విన్నారు. ఒకరినొకరు తమ మనసులోని ప్రేమ విప్పి చెప్పుకున్నారు.

"అయ్యగారూ. మీకు సాయంత్రం కాలువలో తానమాడే అలవాటుగదా. నిన్నగూడా లేదు. ఇయ్యాల ఆడతారేంటి? బట్టలు కూడా తెచ్చాను" అంటూ తోట కాపరి రెండు పెద్ద టవల్సు భుజాన వేసుకొని వచ్చి ఎదురుగా నిలబడ్డాడు.

"ఛ... ఛ... ఈరోజు కూడా వద్దులేరా" అన్నాడు సిగ్గుపడుతూ జస్వంత్.

"ఫరవాలేదు లెండి. మీరు స్నానం చేయండి. ఎలా ఈదులాడుతారో నేను చూస్తుంటాను" అంది తేజోవతి.

జస్వంత్ సిగ్గు వదిలి, ప్యాంటు, షర్టు విప్పి గట్టున పెట్టి బనీనుతో సహా నీటిలో దిగాడు తనకిష్టమైన ఈతకోసం.

ఇరవై అడుగులు వెడల్పున్న ఆ కాలువ, అయిదు అడుగుల లోతుంటుంది. కాలువలో దిగిన జస్వంత్‌కు నీళ్లు మెడ వరకు వచ్చాయి. రకరకాల ఈతలు కొట్టాడు. గట్టుపైకి ఒరుసుకు పారుతున్న ఆ నీటిలో, గట్టుమీద కూర్చున్న తేజోవతి చీర గిరకలపైకి లాక్కుని పాదాలు నీటిలో వ్రేలాడవేసి ఉంది. ఆ తెల్లని అందమైన పాదాలకు మురిసిన జస్వంత్ నీటిలో మునిగి ఆమె పాదాలకు కితకితలు పెట్టాడు. కాళ్లపైకి లాక్కుంది తేజోవతి.

పైకి తేలిన జస్వంత్, "ఏం. చేప పిల్లలు నీ అందమైన పాదాలు కొరుకుతున్నాయని భయపడ్డావా" అన్నాడు.

"అదేం కాదు. చెన్నై లేడీస్ క్లబ్బులో బెస్ట్ స్విమ్మర్ అవార్డు తీసుకున్నదాన్ని. నీళ్లంటే నాకేం భయం. మీ కితకితలు తట్టుకోలేక పాదాలు పైకి లాక్కున్నారు. అంతే" అంది కొంటెగా.

"అందమైన కాళ్లకు అమెరికాలో బహుమతులిస్తారట."

"అంత అందంగా ఉన్నాయా నా కాళ్లు."

"అవును. నాకు బాగా నచ్చాయి" అన్నాడు జస్వంత్ గట్టు ఎక్కుతూ.

సిగ్గుతో తల వంచుకుంది తేజోవతి.

బయటికొచ్చి పొడి టవలుతో ఒళ్లు తుడుచుకొని తన బట్టలు తొడుక్కున్నాడు. ఇద్దరూ కబుర్లు చెప్పుకొంటూ ఊళ్లోకి వచ్చారు.

మూడోరోజు ఉదయం తొమ్మిదింటికి వాళ్లని విజయవాడలో రైలెక్కించాడు జస్వంత్. తాను మరో రెండురోజులు ఉండి వస్తానని చెప్పాడు.

మద్రాసుకు తిరిగి వచ్చిన జస్వంత్‌కు రోజులు వెన్నెల రాత్రుల్లా గడిచిపోతున్నాయి. సాయంత్రం అయిదుగంటల కల్లా కాలేజీ నుంచి వచ్చి, స్నానం చేసి రెడీ అయి ఉంటాడు. ఆరు గంటలకల్లా తాను రెడీ అయి కారు డ్రైవ్ చేసుకుంటూ వస్తుంది తేజోవతి. ఆమె ప్రక్కన కూర్చుంటాడు జస్వంత్. ఇద్దరూ మెరీనా బీచ్‌కు వెళ్తారు.

సముద్రం అంచున, అలల నురగల మీద తేజోవతి పరుగిడుతూ ఉంటే ఆమెను పట్టుకోవడానికి పరుగులు తీస్తాడు జస్వంత్. కావాలనే ఆమెను పట్టుకోడు. తెల్లని సముద్రపు నురగను స్పృశిస్తూ, కదిలే అంతకంటే తెల్లనైన ఆమె పాదాలను, పైకి దోపుకున్న చీర క్రింద కనిపించే నునుపైన కాలి పిక్కలను చూస్తూ మురిసిపోతాడు.

ఒకరోజు అడగనే అడిగాడు. "సంగీతమన్నా, సాహిత్యమన్నా నాకు చాలా ఇష్టం తేజో. ఒక మంచి నాట్యకారిణికుండే శరీర సౌష్టవం నీకుంది. నీ లయబద్ధమైన నడక, నీ ఒంపుసొంపులు ఏ నాట్యకత్తెకూ తీసిపోవు. స్టేజి మీద నీ అందమైన పాదాలు నర్తిస్తూ ఉంటే చూడాలని ఉంది. నువ్వు నాట్యం నేర్చుకోవాలి. నా కలను నిజం చేయాలి."

తేజోవతి చిలుకలా నవ్వింది. "నేను నిజంగా డాన్సర్‌నే నండీ బాబూ. రెండేళ్లక్రితం వరకూ ఎన్నో ఆడిటోరియంలలో నాట్యంచేసి ఎన్నో బహుమతులు పొందాను. ఉద్యోగం వచ్చిన తరువాతనే ప్రదర్శనలివ్వడం మానేసానండీ."

తన ఊహ నిజమయినందుకు ఆశ్చర్యపోయాడు జస్వంత్.

"నాకు నీ నాట్యం ఎప్పుడు చూపిస్తావు. నాకా అదృష్టం లేదా."

"తప్పకుండా చూపిస్తాను ఏకాంతంలో. ఆరోజుకోసమే నేనూ ఎదురు చూస్తున్నాను" అని చప్పున సిగ్గుపడిపోయింది తేజోవతి.

రోజులు చకచకా గడిచిపోతున్నాయి. రోజూ ఆమె అతని దగ్గరకు వస్తూ ఉంది. ఆదివారాలు అతను కూడా తేజోవతి ఇంటికి వెళ్తున్నాడు. తేజోవతి ఇంటికి వెళ్తే, ఆమె తల్లిదండ్రులు చేసే మర్యాదలకు పొంగిపోతున్నాడు. సరిగ్గా మూడునెలల తర్వాత జస్వంత్‌కు తేజోవతితో పెళ్లయిపోయింది.

పెళ్లయిన ఆ రాత్రి తేజోవతి ఇంటి మేడ మీద విశాలమైన గదిలోకి నునుసిగ్గుతో ప్రవేశించిన తేజోవతి అందానికి ముగ్ధుడయిపోయిన జస్వంత్, "తేజో నీ నాట్యం చూపిస్తానన్నావు. మరచిపోయావా" అన్నాడు గోముగా.

"మరచిపోలేదు"అంటూ ఆ గది బీరువాలో ఉన్న తన నాట్యకారిణి డ్రెస్ తీసుకుని బీరువా చాటుకెళ్లి, తన ట్రెడిషనల్ డ్రెస్ తీసివేసి నాట్యకారిణి దుస్తుల్లోకి మారింది.

టేప్ రికార్డరు చిన్నగా పెట్టి నాట్యం చేసింది. ఆమె నాట్యానికి మురిసిపోయాడు జస్వంత్. అరగంట తరువాత అంత ఎ.సి. గదిలోనూ ముఖాన చిరుచెమటలు పట్టిన తేజోవతిని దగ్గరకు తీసుకొని తన పంచె చెంగుతో ఆమె చిరుచెమటలు తుడిచాడు.

* * *

"టక్... టక్..."మన్న చప్పుడుకు కళ్లు తెరిచాడు జస్వంత్. అంతా కల. ఎదురుగా 'తెనాలి'అన్న బోర్డు కనిపిస్తూ ఉంది. రైలు ఆగి ఉంది. ప్లాటుఫారం మీద తన కిటికీ దగ్గర నిలబడి ఉన్నాడు భద్రాచలం.

(మిగతా 19వ పేజీలో)

